RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 337 పేజీలు - 04 వెల - 05/- మంగళవారం 20 ఆగష్టు 2024

# ఈనెల 23 న ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలి.!

## - ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.



పంచాయతీరాజ్ శాఖపై
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
సమీక్ష

రాష్ట్ర సచివాలయం నుంచి
పవన్ కల్యాణ్ వీడియో కాన్ఫరెన్స్


హాజరైన పంచాయతీరాజ్,
గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు

2లో

# నేడే టిడిపి నామినేటెడ్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం .!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 19 : ప్రభుత్వ శాఖల్లో నామినేటెడ్ పోస్టుల తొలిదశ జాబితా మంగళవారం విడుదల కానున్నట్లు సమాచారం. సాధారణ పరిపాలనశాఖ కొంతమంది పేర్లను ఖరారు చేసినట్లు తెలిసింది.తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఛైర్మన్‌గా బిఆర్ నాయుడు, డిజిటల్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జివి రెడ్డి పేర్లు ఖరారైనట్లు సమాచారం. వైసిపి లానే ఎస్‌సి కార్పొరేషన్‌కు ఇద్దరు ఛైర్మన్లుగా ప్రభుత్వం నియమించనుంది. మాల కార్పొరేషన్ ఛైర్మన్‌గా కావలి ప్రతిభా భారతి కుతూరు కావలి గ్రీష్మను, ఎన్‌టిఆర్ జిల్లా ఎం కొండూరుకు చెందిన వాసం మునియ్యకు మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ పేర్లు ఖరారైనట్లు తెలిసింది. వీరితోపాటు మరికొందరి పేర్లను ఖరారు చేసినట్లు సమాచారం.

అయితే ఎవరికి ఏ పదవులు వరించనున్నాయో అనే సమాచారం ఎవరికీ తెలియడం లేదు. చివరకు పదవులు అందుకునే వారికి కూడా తెలియడం లేదు. దీంతో అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. సోమవారం సుమారు 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల కానున్నాయి. వీటిల్లో ఆర్‌టిసి కార్పొరేషన్ ఛైర్మన్, పౌరసరఫరాల



కార్పొరేషన్, ఎస్‌సి కమిషన్ ఛైర్మన్లు ఈ జాబితాలో విడుదల కానున్నాయని సమాచారం.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు ఏపీ

-శ్రీసిటీలో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం చంద్రబాబు.

-శ్రీసిటీలో 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు.

-శ్రీసిటీలో ఫైర్ స్టేషన్ ప్రారంభం, పోలీస్ స్టేషన్ కు శంకుస్థాపన.

-శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు

2లో





# బాలినేని పిటిషన్ వాయిదా..

## ఒంగోలులో ఆగిన ఈవీఎంల వెరిఫికేషన్.!



ఆంధ్ర ప్రగతి ఒంగోలు ఆగస్టు 19: ఒంగోలునియోజకవర్గంలో నేటి నుండి ఆరు రోజుల పాటు రీ పోలింగ్ జరగాల్సి ఉంది. మళ్ళీ వివిధ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉనిజమే ఒంగోలు లో ఓటర్లు నేడు మళ్ళీ ఓట్లు వేసేందుకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కానీ బాలినేని తాజా డిమాండ్ తో మళ్ళీ ఈవీఎం ల రీ వెరిఫికేషన్ ప్రక్రియ ఆగిపోయింది వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థనతో ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు నేటి నుండి ఆరు రోజుల పాటు 12 పోలింగ్ బూత్ లలో ఓట్లు వేయించి , ఆ ఓటు ఎవరికి వేశారు, ఎవరికి నమోదైంది అనేది బహిరంగంగానే చెక్ చెయ్యనున్నారు. ఇందులో భాగంగా ప్రజలు తమ ఓటు హక్కు మళ్ళీ వినియోగించుకోవాల్సి ఉండగా నేడు ప్రక్రియ ప్రారంభించిన తర్వాత అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.నేడు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ప్రత్యేక అధికారి ఝాన్సీలక్ష్మి, భెల్ సిబ్బంది ఈవీఎంల రీ చెకింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు. అయితే ఈవీఎం లతో పాటు వీవీ ప్యాట్ లను కూడా కౌంట్ చెయ్యాలని బాలినేని తరపు ప్రతినిధులు అధికారులను కోరారు. దీనికి వారు కుదరదని చెప్పగా బాలినేని ప్రతినిధులు పోలింగ్ కేంద్రం వాకౌట్ చేశారు.దీంతో ఈవీఎంల రీ వెరిఫికేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. అంతకు ముందు బాలినేని శ్రీనివాసరెడ్డి ఈవీఎంల రీ చెకింగ్ పై హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ రేపటికి వాయిదా పడింది. ఈవీఎంలను మాక్ పోలింగ్ పద్ధతిలో కాకుండా సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈవీఎంలతో పాటు, వీవీప్యాట్ లు కూడా లెక్కించాలని మాజీ మంత్రి బాలినేని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ పై హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. బాలినేని తరపు అడ్వకేట్లు కోర్టులో ఎన్నికల కమీషన్ మాక్ పోలింగ్ విధానంలో ఈవీఎంల రీ వెరిఫికేషన్ చెయ్యాలని పేర్కొందని, అయితే అది సరికాదని కోర్టు దృష్టికి తీసుకువెళ్ళారు. ఎన్నికల కమీషన్ తరపు న్యాయవాదులను కౌంటర్ కోరగా రేపు తమ వాదనలు వినిపిస్తామని వారు చెప్పారు. దీంతో కోర్టు ఈ పిటీషన్ పై విచారణని రేపటికి వాయిదా వేసింది.




# 175 కాదు 225.. ఏపీలో పెరగనున్న అసెంబ్లీ స్థానాలు.!

2లో

# లిక్కర్ స్కామ్ లో అప్రూవర్ గా వాసుదేవ రెడ్డి.?



లిక్కర్ స్కాం వాసుదేవరెడ్డిని అరెస్టు చేశారన్న ప్రచారం ఆదివారం రోజంతా జరిగింది. రెండు నెలలుగా ఆయన పరారీలో ఉన్నారని సీఐడీ వ్యూహాత్మక లీకులిచ్చింది.కానీ అక్కడే అసలు ప్లాన్ ఉంది. వాసుదేరెడ్డిని అలా వదిలేసి.. లిక్కర్ స్కామ్ నుంచి బయటపడటానికి ఆయన చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ%ొా% అన్ని డాట్స్ ను కలిపే ప్రయత్నం చేసింది. చివరికి వాటిని కలిపేసిందని%ొా%. మొత్తం స్కాం లబ్దిదారు జగన్ రెడ్డి దగ్గరకు చేరిపోయిందని సీఐడీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో అప్రూవర్ గా మారిపోవడానికి వాసుదేవరెడ్డి అంగీకరించారని అంటున్నారు.వాసుదేవరెడ్డిని అరెస్టు చేయకపోవడానికి అసలు కారణాలను అంచనా వేయలేక యలహంక ప్యాలెస్‌కు ఆయనను పదే పదే పిలిపించుకున్న జగన్ రెడ్డి%ొా% చాలా పెద్ద లాయర్లతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. ఆ చర్చల్లో ఏం జరిగింది.. న్యాయనిపుణుల అభిప్రాయం ఏమిటి అన్నది కూడా వాసుదేవరెడ్డి సీఐడీ అధికారులకు చెప్పారని అంటున్నారు. ఇప్పటికీ ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం లేదని బిగ్ టార్గెట్ ను పెట్టుకున్నప్పుడు వాసుదేవరెడ్డి లాంటి వారిని ఎరగా వేసి ఫ్రీగా వదిలేయాలన్న వ్యూహాన్ని సీఐడీ పోలీసులు పెట్టుకున్నారు.వాసుదేవరెడ్డి తప్పించుకుని పోలేని విధంగా ఇరుక్కున్నారు. ఎందుకంటే ఆయనను ముందు పెట్టి ఇతరులు దోచుకున్నారు. ఆయనకు చిల్లర పడేసి ఉంటారు. ఇప్పుడు తేడా రావడంతో వేల కోట్ల వ్యవహారాలన్నీ ఆయన మీదనే వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన జీవితం ఇప్పుడు రిస్క్ లో పడిపోయింది. హాయిగా రైల్వే ట్రాఫిక్ సర్వీసులో పని చేసుకుంటూ ఉండేవాడు. ఏపీకి చెందిన వ్యక్తి కూడా కాదు. కానీ డిప్యూటేషన్ మీద తీసుకు వచ్చి ఆయనను పోస్టుల్లో పెట్టి మిగతా పని అంతా వైసీపీ నేతుల పూర్తి చేశారు. ఇప్పుడు తనను బలి చేయబోతున్నారని తెలిసి అందరి గుట్టు బయటపెట్టేందుకు రెడీ అయ్యారు.

# బిజెపిలో వైసిపి విలీనం..

## బిజెపి ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 19 :

ఏపీలో వైసీపీ రాజకీయ దారి ఏమిటో తెలియడం లేదు. దారుణాతి దారుణంగా ఓటమి పాలు అయింది. అదే సమయంలో పార్టీ మొత్తం డీ మోరలైజ్ అయింది. ఏపీలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి బలంగా ఉంది.ఒక జాతీయ పార్టీ రెండు ప్రాంతీయ పార్టీలు కలసి ఏర్పాటైన ఏపీలో ప్రభుత్వం పూర్తి స్ట్రాంగ్ గా ఉంది.విపక్షంలో చూస్తే మరే పార్టీతోనూ వైసీపీకి దగ్గరతనం లేదు. ఒకటి ఒంటరి అంకెలా మిగిలిపోయిన వైసీపీ గురించి ఎన్నెన్నో ఊహాగానాలు ప్రచారంలో ఉంటూ వస్తున్నాయి. వైసీపీ ఇక మీదట సొంతంగా ఎదిగే చాన్స్ లేదని ఆ పార్టీ ఏదో ఒక పార్టీలో విలీనం కావడమే మిగిలింది అని కూడా ప్రచారం చేస్తున్న వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో విశాఖకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఒక బాంబు లాంటి వార్తనే పేల్చారు.బీజేపీతో వైసీపీ విలీనాన్ని తాము ససేమిరా ఒప్పుకునే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేసారు. బీజేపీకి ఆ అవసరం కూడాలేదు అని కుండబద్దలు కొట్టారు. పైగా వైసీపీకి ఏపీలో ఏమీ లేదని తేల్చేశారు. వైసీపీకి వచ్చే ఎన్నికల్లో కనీసం అయిదు ఎమ్మెల్యే సీట్లు కూడా రావని జోస్యం సైతం చెప్పారు.అక్కడితో ఆగకుండా వైసీపీ అధినేత జగన్ మీద కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ అధికారంలో ఉన్నపుడు దోచుకున్నదంతా బెంగళూరు ప్యాలెస్ లో పెట్టారని, అక్కడికి ఈడీ ఇంకం టాక్స్ అధికారులు వెళ్ళి దాడులు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

మిగతా 4లో

# అన్న కోసం ఏకంగా ఆ కీలక పదవిని కోరిన పవన్ కల్యాణ్..?

4లో

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు ఏపీ.

ఆంధ్ర ప్రగతి తిరుపతి శ్రీసిటీ ఆగస్టు 19: ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు గా పారిశ్రామికరంగం వెళ్లాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఇప్పుడు సమయం వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీ సిటీ కాస్ట్ ఎఫెక్టివ్ ప్రొడక్టివ్ ఇండస్ట్రీయల్ జోన్ కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో వివిధ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. సోమవారం శ్రీసిటీలో 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభించిన సీఎం...మరో 7 పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా 5 కంపెనీలతో రూ.1,213 కోట్ల పెట్టుబడికి కొత్తగా ఒప్పందాలు చేసుకున్నారు. మొత్తంగా మొత్తంగా 15,280 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. దీంతోపాటు శ్రీసిటీ చిరకాల వాంఛ అయిన ఫైర్ స్టేషన్ ను ప్రారంభించి, పోలీస్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, పెట్టుబడులపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఈరోజు ఒకేచోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ కావడం గొప్ప విషయం. శ్రీసిటిలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయి. ఇక్కడ 220 కంపెనీల ఏర్పాటుకు అవకాశం ఉంది. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీ ట్రేడ్ జోన్ ఇక్కడ ఏర్పాటయ్యాయి. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వచ్చాయి. శ్రీసిటీలో 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించడం, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం గొప్ప విషయం అన్నారు.




1991లో దేశంలో ఎకనమిక్ రిఫార్మ్స్ మొదలయ్యాయి. 1995లో నేను తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాను. ఇప్పుడు నాల్గోసారి సీఎం అయ్యాను. నేను 1995లో ఉమ్మడి రాష్ట్రంలో ఎకనమిక్ రిఫార్మ్స్ స్టార్ట్ చేశాను. అప్పట్లోనే విజన్ 2020కి రూపకల్పన చేసి అమలు చేశాం. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. భారత్‌ను ఐటీ ప్రపంచపటంలో నిలిచేలా చేస్తుందని ఆనాడే చెప్పాను. ఈరోజు రిజల్ట్ అందరూ చూస్తున్నారు. పీ3 మోడల్ లో హైటెక్ సిటీ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. హైదరాబాద్‌లో అత్యుత్తమ మౌలిక సౌకర్యాలు కల్పించాం" అని అన్నారు.

"శ్రీసిటీని స్పెషల్ ఎకనమిక్ జోన్‌గా గుర్తించాం. 30 దేశాలు శ్రీసిటీలో పరిశ్రమల ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. సంపద సృష్టి ద్వారా సంక్షేమం, సాధికారతకు దోహదపడుతుంది. చెన్నై, కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ దగ్గరగా ఉంది. శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది నా ఆలోచన. శ్రీసిటీ ఐజీబీసీ గోల్డెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. శ్రీసిటీని అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. పచ్చదనం కోసం వంద శాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు చేపడతాం. వీలైనంత వరకు ఉత్పత్తి, లాజిస్టిక్ ధరలు తగ్గించాలి, ఆ దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుంది అని అన్నారు. తక్కవ ఖర్చుతో ఉత్పత్తులు చేసేందుకు శ్రీ సిటీ వేదిక కావాలని సీఎం అన్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నాలుగేళ్లు నెంబర్ వన్ గా ఉన్నాం. 2029 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదుగుతుంది. నాకు నమ్మకం ఉంది. భారతీయులు ప్రతి రంగంలోనూ సృష్టికర్తలుగా ఉన్నారు. ప్రపంచంలోని ప్రతి నలుగురు ఐటీ ఉద్యోగుల్లో ఒకరు భారతీయులు ఉంటారు. ప్రతి నలుగురు ఐటీ ఉద్యోగుల్లో ఒకరు ఆంధ్రప్రదేశ్ నుంచి ఉంటారు. అదీ ఆంధ్రప్రదేశ్ సామర్థ్యం. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా ఏ రంగం చూసుకున్నా అందులో ఇండియన్స్ ఉంటున్నారు. ఇప్పటికే మేము విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. రానున్న 25 సంవత్సరాల్లో 15 శాతం వృద్ధి రేటు మా లక్ష్యం. జీరో పావర్టీ సాధించే దిశగా అడుగులు వేస్తున్నాం. పీ4 మోడల్ అమలు చేస్తున్నాం. టాప్ 10 శాతంలో ఉన్నవారు కింది 20 శాతంలో ఉన్నవారికి సాయం అందించాలి. డెమోగ్రఫిక్ మేనేజ్‌మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం. పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా లా అండ్ ఆర్డర్ అమలు చేస్తాం. అనుకూల వాతావరణం కల్పిస్తాం. డ్రగ్స్, గంజాయి నిర్మూలిస్తాం. శాంతి భద్రతల విషయంలో జీరో టాలరెన్స్ మా లక్ష్యం. నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి. భరత్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సీఎం ఒక్కసారి కూడా శ్రీసిటీని సందర్శించలేదు. కానీ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేసే ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీసిటీకి వచ్చారు. సీబీఎన్ అంటేనే ఒక బ్రాండ్. వచ్చే ఐదేళ్లలో చంద్రబాబు విజన్ కు తగ్గట్టుగా రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది అన్నారు.

జపనీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ సాడోసన్ మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించి మళ్లీ ముఖ్యమంత్రి అయిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గార్కి అభినందనలు. శ్రీసిటీలో పరిశ్రమల స్థాపనకు మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించారు. ఇప్పటికే పలు జపనీస్ కంపెనీస్ శ్రీసిటీలో నెలకొల్పడం జరిగింది. కంపెనీలకు మరింత సపోర్ట్ చేసేందుకు, ప్రోత్సాహం ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు స్వయంగా రావడం సంతోషకరం అన్నారు. టొరే ప్రతినిధి శ్రీ అజయ్ మాట్లాడుతూ.. శ్రీ నారా చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం కావడం సంతోషంగా ఉంది. నాడు సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్‌లో మేం కూడా భాగస్వామ్యమయ్యాం. 2016లో శ్రీసిటీలో 4 ప్లాంట్స్ ను ఏర్పాటు చేశాం అని తెలిపారు.

ఇసుజు ప్రతినిధి శ్రీ మిట్టల్ మాట్లాడుతూ.. ఇసుజు ఇప్పుడు 'లార్జెస్ట్ ఎక్స్ పోర్టర్ ఆఫ్ కమర్షియల్ వెహికల్ ఫ్రమ్ ఇండియా' అయ్యింది. మా పరిశ్రమలో 20 శాతం మహిళలు ఉపాధి కల్పించాం. ఒక లక్ష వాహనాలను మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు సిద్ధమయ్యాం. ఆ కార్యక్రమానికి మీరు (సీఎం) అతిథిగా రావాలని కోరుతున్నాం. డైకిన్ ప్రతినిధి శ్రీ నిమ్మగడ్డ కుటుంబరావు మాట్లాడుతూ....రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు గార్కి శుభాకాంక్షలు. 2017లో జపనీస్ కంపెనీస్ రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. అందులో డైకిన్ కంపెనీ ఒకటి. శ్రీసిటీలో 75 ఎకరాల్లో డైకిన్ పరిశ్రమ ఏర్పాటు చేశాం. ఆ తర్వాత మరో 35 ఎకరాల్లో, దాని తర్వాత మరో 200 ఎకరాలకు విస్తరించాం. ఇప్పుడు శ్రీసిటిలోని డైకిన్ నుంచి ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు మా ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి అనిత, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు శ్రీ. కోనేటి ఆదిమూలం, విజయశ్రీ, డీజీపీ ద్వారకా తిరుమల రావు, డిజాస్టర్ మేనేజ్ మెంట్ %డ% ఫైర్ సర్వీసెస్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ , ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, శ్రీసిటీ యాజమాన్యం, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 175 కాదు 225..

## ఏపీలో పెరగనున్న అసెంబ్లీ స్థానాలు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 19: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో శాసనసభ స్థానాల పెంపు 2026లోనేనని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీ బాల్కసుమన్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హరిభాయ్ చౌదరి ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 (3) ప్రకారం 2026లో జనాభా లెక్కల అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225 శాసనసభ స్థానాలకు, తెలంగాణలో 119 నుంచి 153 శాసనసభ స్థానాలకు పెంచనున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడే ఎస్సీ, ఎస్టీ స్థానాల పునఃసర్దుబాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014ను న్యాయమంత్రిత్వ శాఖ ద్వారా మార్చి 1, 2014న గెజిట్‌లో ప్రచురించినట్లు వివరించింది.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ అధికారంలో ఉండగా కేంద్రంలో టీడీపీ మద్దతుతో ఎన్డీఏ అధికారంలో ఉంది. దీంతో 2026 పునర్విభజన వైసీపీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపవచ్చని 2006 పరిణామాలను గమనించిన కొందరు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వివాదాల మయమైన 2006 పునర్విభజనలో జరిగిన పునర్విభజన ప్రక్రియ 2008లో అమలు చేయబడింది. దీనికి అప్పట్లో వివిధ రాజకీయ పార్టీల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. 2006లో జరిగిన పునర్విభజన ప్రక్రియపై అప్పట్లో తెలుగుదేశం పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. అప్పటి కాంగ్రెస్ పార్టీకి పునర్విభజన ప్రక్రియ అనుకూలంగా ఉందని ఆరోపించింది. కాంగ్రెస్‌కు అనుకూలమైన ప్రాంతాలను ఒకే నియోజక వర్గంలో కలపడం, టీడీపీ అనుకూల నియోజకవర్గాలలోని గ్రామాలని పక్క నియోజక వర్గాల్లో కలపడం వంటివి చేసి టీడీపీని దెబ్బతీసే విధంగా ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరిగినట్టు అప్పట్లో టీడీపీ నేతలు ఆరోపించారు. చంద్రబాబు ఎన్డీయేని, పునర్విభజన కమిషన్‌ని ప్రభావితం చేసి పులివెందులను ఎస్సీ నియోజకవర్గంగా మార్చవచ్చని కొందరు వైసీపీ నేతలు భయపడుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల పెంపు, ప్రస్తుత నియోజకవర్గాల సరిహద్దుల పునర్విభజన, ఎస్సీ నియోజకవర్గాల గుర్తింపు ఇవన్నీ కలిసి, వైఎస్సార్సీపీ భవిష్యత్ ఎన్నికల అవకాశాలను దెబ్బతీసే విధంగా పరిణామాలు ఉంటాయా? అనే ఆందోళన వైసీపీలో వ్యక్తమవుతోంది. భారతదేశంలో తాజా జనాభా లెక్కల ఆధారంగా అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల సరిహద్దులను పునర్విభజించేందుకు ఈ పునర్విభజన కమిషన్లు ఏర్పడ్డాయి. ఈ ప్రక్రియలో భాగంగా ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలను గుర్తించడం, రొటేట్ చేయడం కూడా ఉంటుంది. ఒకే నియోజకవర్గం శాశ్వతంగా ఎస్సీ లేక ఎస్టీ రిజర్వు అవ్వకుండా ఉండేందుకు రొటేషన్ పద్ధతిలో రిజర్వ్‌డ్ నియోజక వర్గాలని మారుస్తూ ఉంటారు. రాష్ట్రపతిచే ఏర్పాటు చేయబడిన పునర్విభజన కమిషన్, ఎన్నికల కమిషన్‌తో కలిసి పనిచేస్తుంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిలు కూడా ఇందులో సభ్యులుగా ఉంటారు. కమిషన్ తీసుకునే నిర్ణయాలను సవాలు చేసే వీలు ఉండదు. వివాదాలమయం అయిన 2006 పునర్విభజన 2008లో అమలు చేయబడింది.

# ఈనెల 23 న ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలి.!

### - ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 19 : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన విధి విధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని అన్నారు. ఉపాధి హామీ పథకం పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా రూ. వేల కోట్లు నిధులు వెచ్చిస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రతీ రూపాయిని బాధ్యతతో వ్యయం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం లక్ష్యం అందుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమలులో బాధ్యత తీసుకోవాలని సూచించారు. సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సచివాలయం నుంచి పి.ఆర్. %డ% ఆర్.డి. ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డి.పి.ఓ.లు, డ్వామా పీడీలు, మండలాల్లో ఎంపీడీఓలు, ఈవో పిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు పాల్గొన్నారు.

# ఏపీ గ్రీన్ ఎనర్జీ ఛాంపియన్ అవార్డు..

# నాద..నీద..?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 19: ఏపీకి తాజాగా ఓ అవార్డు వచ్చింది. సంప్రదాయ ఇంధన వనరుల విభాగంలో వచ్చిన గ్రీన్ ఎనర్జీ చాంపియన్ అవార్డు.. రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇండియన్ విండ్ పవర్ అసోసియేషన్ 2023-24 సంవత్సరానికి గ్రీన్ ఎనర్జీ చాంపియన్ గా ఏపీని ప్రకటించింది. తాజాగా తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ఏపీకి ప్రదానం చేశారు. ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ, సీఈవో ఎం. కమలాకర్ బాబు ఈ అవార్డు స్వీకరించారు. అయితే.. ఇదే అవార్డును సొంతం చేసుకునేందుకు మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు పోటీ పడ్డాయి. అయితే.. ఈ అవార్డు వ్యవహారంపై గత పాలక పార్టీ వైసీపీ, ప్రస్తుత కూటమి పాలక పార్టీ టీడీపీలు నా ఘనతంటే నాదేనని చెప్పుకొంటున్నాయి. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు ఏపీకి దక్కిందంటే ఆ ఘనత సీఎం చంద్రబాబుదేనని టీడీపీ నాయకులు అంటున్నారు. గతంలో 2014-19 మధ్య కాలంలో పునరుత్పాదక ఇంధన రంగంలో చేసిన కృషి ఇప్పుడు అవార్డు రావడానికి కారణమైందని పేర్కొంటున్నారు. అప్పట్లో గ్రీన్ ఎనర్జీని చంద్రబాబు ప్రోత్సహించారని.. అందుకే అప్పట్లో గ్రీన్ ఎనర్జీపై పెట్టుబడులు కూడా వచ్చాయని అంటున్నారు. ఈ క్రమంలోనే అవార్డు రావడం వెనుక చంద్రబాబు కృషి ఉందని చెబుతున్నారు. వైసీపీ నాయకులు మాత్రం ఈ అవార్డు తమ పార్టీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి జగన్ కృషితోనే సాధ్యమైందని చెబుతున్నారు. సోలార్ విద్యుత్, విండ్ పవర్ వంటి వాటిలో చేసుకున్న ఒప్పందాలు.. చేసిన మార్పులు గణనీయంగా ఫలించాయని.. అందుకే 2023-24 కాలానికి ఈ అవార్డును రాష్ట్రానికి అందించారని అంటున్నారు. ఇదేసమయంలో టీడీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్య లకు కౌంటర్ ఇస్తున్నారు. ఎప్పుడో చేసిన పనికి ఇప్పుడు అవార్డు ఇచ్చారని ఎలా చెబుతారంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ అవార్డు రావడం వెనుక జగన్ చేసిన వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికలే ఉన్నాయని అంటున్నారు. మొత్తానికి అవార్డు రావడం వరకు బాగానే ఉన్నా.. ఇలా అధికార, విపక్షాల మధ్య ఈ అవార్డు కూడా రాజకీయంగా దుమారం రేపడం గమనార్హం.

# రోజా కు ఆడుదాం ఆంధ్ర క్రీడల ఉచ్చు బిగిస్తుందా.?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 19: మాజీ మంత్రి ఆర్కే రోజాకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు ఉచ్చు బిగిస్తుందా అంటే అవును అనే సమాధానం వినిపిస్తోంఅసలు క్రీడా శాఖ మంత్రిగా ఉన్న ఆమెపై ఇప్పుడు అవినీతి ఆరోపణలు కమ్ముకుంటున్నాయి. మాజీమంత్రి రోజా అనగానే గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా నిలిచిన ఎమ్మెల్యే. వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో అప్పటి ఎమ్మెల్యే, మంత్రీ రోజా మాటలు తూటాలుగా పేలేవి.. ఆమె పవన్ కళ్యాణ్, చంద్రబాబు, లోకేష్ సహా ఎవరి గురించి మాట్లాడినా సోషల్ మీడియా లో వైరల్ గా మారేది. ఇక జనసైనికుల నుంచి అనేక విమర్శలు ఎదుర్కొన్న రోజా ఒకానొక దశలో మంత్రి గా, నియోజకవర్గంలో తాను చేసింది ఏంటో చూపించే ప్రయత్నంలో సోషల్ మీడియా సహా మీడియాను కొంత దూరం పెట్టింది. అసలు నగరి నియోజకవర్గంలో తన సొంత పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి వ్యతిరేకంగా ఉన్న ఆమెకు అసలు సీటు లేదు ప్రకటనలు కూడా చేశారు. అయితే జగన్ మోహన్ రెడ్డి ఆమెకు అనుకూలంగా సీటు కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా పట్టు ఉన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా ఆమెకు వ్యతిరేకంగా ఉన్నారని పలుమార్లు స్పష్టమైంది. జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శాసించే పరిస్థితి గత ఐదు సంవత్సరాల కాలంలో జరిగేది. అన్ని నియోజకవర్గాల్లో పెద్దిరెడ్డి అనుచరులుగా వ్యవహరించిన పలువురికి ఈసారి ఎన్నికల్లో సీట్లు రావడంతో పాటు ఆయనే ముందుండి ఆర్థిక వ్యవహారాలతో పాటు రాజకీయ వ్యవహారాలు చేశారు. అయితే ప్రజలు ఒకవైపుగా రావడంతో వారి కుటుంబ సభ్యులు కొడుకు తమ్ముడు తప్ప మిగిలిన ఎవరూ గెలిచే పరిస్థితి లేదు. ఇక గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఆర్కే రోజాపై పెద్దిరెడ్డి వ్యతిరేకంగా ఉన్న ఎక్కడ బయటపడని పరిస్థితి. స్థానిక నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయి ఒక వర్గం పెద్దిరెడ్డికి అనుకూలంగా ఉండడంతో రోజాకు వ్యతిరేకంగానే ఉండి ఎన్నికల సమయంలో చివర్లో వారు టిడిపి పార్టీలోకి చేరడంతో రోజా ఓటమి బాట పట్టింది. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా ప్రభావం స్వల్పంగా ఉన్న అందులో భారీగా నిధులు మంజూరు చేసారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్న క్రీడలు ప్రోత్సహించాలని ఏకంగా రూ.150 కోట్ల మేర ఖర్చు చేసింది గత ప్రభుత్వం. గెలుపు చూడని రోజాకు ప్రజలు 10 సంవత్సరాల కాలం పట్టం కట్టారు. గెలిచి తరువాత ప్రజల్లో%ొ% బుల్లి తెర పై కనిపించే రోజా మంత్రిగా మారిన తరువాత అసలు ప్రజలకు అందుబాటులో లేదు%ొ%ప్రజల కష్టాలు కాకుండా వారి కుటుంబ సభ్యులు, సోదరుల పెత్తనం ఎక్కువైందని సొంత పార్టీ నేతలతో పాటు కూటమి నాయకులు విమర్శలు చేశారు.



అంతవరకు బాగున్న అసలు సమస్య అక్కడే ప్రారంభమైంది. క్రీడా శాఖ మంత్రి గా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆడుదాం ఆంధ్రా అని నిర్వహించారు. సుమారు మూడు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరిగింది. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు నిధులు వెచ్చించింది. అయితే ఇందులో కొనుగోలు చేసిన క్రీడా సామగ్రి నుంచి పలు రకాలుగా నిధులు దారి మళ్లించారని, నాసిరకం వస్తువులు%ొ% కమీషన్లు తీసుకున్నట్లు కూటమి నాయకులు విమర్శలు చేశారు. దీనిపై ఫిర్యాదులు అందడంతో మాజీ మంత్రి రోజా పై సీఐడీ విచారణ ప్రారంభమైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరుమల శ్రీవారి దర్శన టిక్కెట్లు పై దృష్టి సారించింది. ఇందులో రాష్ట్ర మాజీ మంత్రి రోజా కూడా ప్రతిరోజు పదుల సంఖ్యలో టికెట్లు జారీ చేసినట్లు ఆధారాలతో సహా ఫిర్యాదులు చేశారు. దీనిపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ జరుగుతుంది. ఇక తాజాగా ఆడుదాం ఆంధ్రా క్రీడలు పై కూడా సీఐడీ విచారణ ప్రారంభం కావడంతో ఎప్పుడైన రోజాను అరెస్టు చేయవచ్చని అంటున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఫీల్డ్ సిబ్బందిపై ఆరోపణలు వస్తే కఠిన చర్యలుతీసుకుంటాం

## -సచివాలయ సిబ్బంది గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి.

### -ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా ఓటర్లను నమోదు చేయండి.

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 19: ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులు కూడ రీఓపెన్ అవుతున్నాయని సంబంధిత జిల్లా అధికారులు మనసుపెట్టి తెలివితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా ప్రత్యేక ఓటర్ల నమోదు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన దరఖాస్తుల స్వీకరణ, సాధారణ బదిలీలు తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులలో 41 ఫిర్యాదులు రీ ఓపెన్ అయ్యాయని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన 84 దరఖాస్తులో కూడా ఒక దరఖాస్తు రీఓపన్ అయినప్పటికీ సంబంధిత జిల్లా అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం సరికాదన్నారు. సంబంధిత అధికారుల జాబితా తనకు ఇవ్వాలని కలెక్టర్ డిఎల్డిఓ ను ఆదేశిస్తూ.... సంబంధిత అర్జీలపై అధికారులు మనసుపెట్టి తెలివితో విధులు నిర్వహించాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరు బాగాలేదని, అస్తవ్యస్తంగా ఉందని.... సమయపాలన పాటించకుండా వచ్చి వెళ్లడం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఎంపీడీవోలు, తాసీల్దార్లు, సంబంధిత హెచ్ఓడిలు నియంత్రణలోనికి తీసుకుంటూ సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలను పర్యవేక్షిస్తూ గ్రామాభివృద్ధిలో సచివాలయ సిబ్బంది భాగస్వాములు చేసేలా పనులు కల్పించాలన్నారు. ప్రతిరోజు సచివాలయ సిబ్బంది అటెండెన్స్ తనకు పంపాలన్నారు. అక్రమ బియ్యం రవాణా, క్రైమ్, ఆర్ఓఆర్, భూముల ఆక్రమణ తదితర అంశాలపై అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది అవినీతికి ఆస్కారం లేకుండా నిబద్ధతతో పనిచేయాలని ఆరోపణలు వస్తే ఉపేక్షించేది లేదని... సంబదించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ప్రతి కార్యాలయం నుండి అవుట్ పుట్ కాదు అత్యుత్తమ మెకానిజంతో కూడిన ఫలితాలు రావాలని ఆమె సూచించారు.

ఈనెల 18 నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని రెవెన్యూ, బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని తాసిల్దార్లను సూచించారు. ఓటర్ల జాబితాలో తప్పు ఒప్పుల సవరణలను ఆపరేటర్లపై వదిలివేయకుండా ఏఈఆర్వోలు, ఈఆర్వోలు



స్వయంగా పరిశీలించాలన్నారు. సమయం ఉందని ఆలస్యంగా చేయకుండా ఏ రోజు బూతు స్థాయి అధికారులు ఎన్ని చేశారన్న షెడ్యూల్ ప్రతిరోజు రావాలని డిఆర్ఓ ను ఆదేశించారు. ఈ అంశంపై ప్రతి సోమవారము తాను రివ్యూ చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 12,785 అన్ని రకాల క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సాధారణ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం ఇటీవలే జీవో జారీ చేసిందని.... నిబంధనలను అనుసరించి చివరి తేదీ అర్ధరాత్రి వరకు వేచి ఉండకుండా సంబంధిత హెచ్వోడీలు బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద వంశపారంపర్యంగా 18 కులవృత్తుల చేతి పని వారులను ప్రోత్సహించి గుర్తింపు కార్డు, శిక్షణ, ఉచిత పనిముట్లు కూడా పంపిణీ చేస్తోందని ఇందుకు సంబంధించి 51,920 దరఖాస్తులు వచ్చాయని ఇందులో 43 వేల దరఖాస్తులు టైలరింగ్ దరఖాస్తులు అర్హత లేనివని క్షేత్రస్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు స్వయంగా పరిశీలించి వాస్తవ నివేదికలను ఈనెల 23వ తేదీలోగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అధికారులు సెలవులపై వెళితే మెసేజ్ పెట్టి వెళ్లడం కాకుండా స్వయంగా కలిసి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫైలు ఈ- ఆఫీస్ ద్వారానే రావాలని ఇదివరకే తెలిపి ఉన్నామన్నారు. అదేవిధంగా ఫైళ్ళ కనెక్టివిటీ, నిర్వహణ, డ్రాఫ్టింగ్ కూడా మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ కౌలు రైతుల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని వేగవంతం చేయాలన్నారు జిల్లాలో 27,784 సిసిఆర్సి కార్డులలో ఇంకా 7 వేల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో లక్ష్యాన్ని ఛేదించాలని జెసి తెలిపారు.

## ఫిర్యాదులను నిర్ణిత సమయం లోపల పరిష్కరించండి.

**-విచారణ జరిపి చట్ట పరిధిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు, అత్తారింటి వేధింపులు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి.

## స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమమునకు హాజరైన తాతిరెడ్డి తులసి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19 : నంద్యాల పట్టణంలోని దేవనగర్ లో శ్రీ వాల్మీకి మహర్షి రామ మందిరం భక్త బృందం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం వేద పండితుల ఆశీర్వాదములు తీసుకోవడం జరిగినది. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యువెలరీ వ్యాపారవేత తెలుగుదేశం పార్టీ నాయకుడు అవ్వారు గౌరీనాథ్, ఏ. శివప్రసాద్,రాజేష్, బంధుమిత్రులు, మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు తదితరులు ఈ నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## శాంతిభద్రతలకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు.




ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 19: శాంతి భద్రతలకు ఆటంక కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి సోమవారం తిమ్మాపురం గ్రామంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని ఇక్కడ పరిష్కారం కాని వాటిని ఉన్నత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి మద్యం, సారా తయారీతోపాటు క్రయవిక్రయాలకు సంబంధించి సమాచారం అందజేస్తే దాడులు నిర్వహించి చర్యలు చూసుకుంటామని సమాచారం అందజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.. సైబర్ నేరాలకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు సోదర భావంతో కలసి మెలసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## తహాశీల్దార్,ఎస్సై లను కలిసిన ఎమ్మార్పీఎస్,బీసీ సంక్షేమ నాయకులు.

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 19: మహానంది మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రమాదేవిని, ఎస్సై రామ మోహన్ రెడ్డిని దండోరా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేషు



మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం తహాశీల్దార్ ను శాలువా స్వీట్లు అందజేసి, ఎస్ఐ ను పూలమాల శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తహాశీసిల్దార్ తో మాట్లాడుతూ.. ప్రజలకు అనుగుణంగా ప్రజలకు సులువుగా పనులు అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరగా, అందుకు తహాశీసిల్దార్ చట్టపరమైన చర్యలు తీసుకుని, ప్రజలకు సులువుగా పనులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, వీలైనంత త్వరగతిన పనులు పూర్తి చేయడానికి చూస్తామని అమె పేర్కొన్నారు. ఎస్ఐ తో మాట్లాడుతూ.. శాంతిభద్రతల కోసం దండోరా ఎమ్మార్పీఎస్, బిసి సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు సదా సిద్ధంగా ఉంటామని అన్నారు. ఎస్ ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మధు , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


## కర్నూల్ జిల్లాలో బీజేపీ నేత దారుణ హత్య?

**-గొంతు కోసి హత్య చేసిన దుండగులు.**



ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా ఆగస్టు19: కర్నూలు జిల్లా ఆదోని మండలంలో సోమవారం దారుణం చోటు చేసుకుంది. పెద్దహరివాణంలో బీజేపీ నేత శేఖన్న (50)ను కొందరు దుండగులు దారుణంగా హతమార్చారు. ఇంటి ముందు నిద్రిస్తున్న శేఖన్నను కొందరు దుండ గులు గొంతు కోసి చంపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కోడలి లో నిర్మించాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు19: ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్ని నంద్యాల ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులను అధికారులను కోరిన కూడా విగ్రహం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించారు.

తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19 : నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ లలో గల వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని స్కూల్లో ,ముఖ్యమైన కూడళ్ళు, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మరియు ప్రజలకు జిల్లా పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో మాదకద్రవ్యాల వాడకం, బాల్యవివాహాలు వలన కలిగే దుష్ప్రభావాల గురించి, ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు హెల్మెట్ వాడటం వలన కలిగే ప్రయోజనాలు, మహిళలపై జరిగే నేరాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు వాటి గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలను , విద్యార్థినీ విద్యార్థులను చైతన్యం చేయడం జరిగింది.


ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రజా సమస్యల అర్జీలను గడవు లోపు పరిష్కరించండి

## -ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 150 అర్జీలు. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు19:**




ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత నిచ్చి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాల్ లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం – (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులు సంతృప్తిపడేలా చూడాలని అధికారులకు సూచించారు. 1)బండి ఆత్మకూరు మండలం నారాయణాపురం గ్రామానికి చెందిన తిరుపాలమ్మ తాను జిల్లా పరషత్ హైస్కూల్ నందు 9 సంవత్సరాలుగా ఆయాగా, నా భర్త 11 సంవత్సరాలుగా నైట్ వాచ్మెన్ గా విధులు నిర్వర్తిస్తున్నామని.... ఏజెన్సీ కమిటీ వారు విధుల నుండి తొలగించేలా చూస్తున్నారని, మాకు ఎలాంటి జీవనాధారం లేదని ఉద్యోగాలు కొనసాగేలా చేయమని జిల్లా కలెక్టర్ కి దరఖాస్తు సమర్పించుకున్నారు. 2) నంద్యాల మండలం కానాల గ్రామం 1వ వార్డులో కొత్తగా ఏర్పడిన కాలనీల్లో అందరూ ఇల్లు కట్టుకున్నారని... కాలనీకి తూర్పు దిశన వున్న స్థలంలో నీరు నిల్వ ఉండకుండా సిమెంట్ రోడ్లు వేసి ఇరువైపులా కాలువలు నిర్మించాలని కోరుతూ కానాల గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 150 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ కలెక్టరేట్ లో భాగంగా ప్రతి శనివారం కలెక్టర్ కార్యాలయం అన్ని సెక్షన్లతో పాటు వ్యవసాయం, సివిల్ సప్లై, పౌర సంబంధాలు, టూరిజం శాఖలు తమ కార్యాలయం తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రక్షాబంధన పర్వదిన సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ రక్షాబంధనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ డి ఆర్ ఓ జిల్లా అధికారులు రక్షాబంధనాన్ని చేతికి ధరించి మనసును జ్ఞానం, పవిత్రత, శాంతి, ప్రేమ, సంతోషం, ఆనందం, శక్తి తదితర సప్తరంగులతో సూచించారు.

# మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి.

## -మహిళా ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:
కోల్కతాలోని ఆర్ జి కార్ ఆస్పత్రిలో మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షలు అమలు చేయాలని అప్పుడే మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టవచ్చని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. మహిళా డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడి చంపిన దుండగులను శిక్షించాలని మహిళా డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరలని కోరుతూ శ్రీనివాస సెంటర్ నుంచి గాంధీ చౌక్ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ ,అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి షమీమ్ , వీరితోపాటు సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కోల్కతా ఆస్పత్రి లో డ్యూటీ చేస్తున్న మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఇప్పటివరకు నిందితులను గుర్తించకపోవడం చాలా దుర్మార్గమని దేశ వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు పునరావడం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రోజు రోజుకు మహిళలపై దురాగాలు పెరిగిపోతున్నాయని వాటిని అడ్డుకట్ట వేసేందుకు మహిళలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా కోల్కతా ఘటన మరవకముందుకే ముంబైలో మరో డాక్టర్ పై అత్యాచారం దాడులకు పాల్పడడం మన రాష్ట్రంలో ఏలూరులో భర్తను కొట్టి మహిళను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి ఘటనలు రోజురోజుకు మహిళల పరిస్థితి చాలా తీవ్రంగా మారిందని ఈ ఘటనలను అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు నిందితుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని మరో ఘటన పునరాగం కాకుండా నిందితులకు రాజకీయ అండదండలు ఉన్నాయని వాళ్లను తప్పించి కేసును పక్కదో పట్టించే విధంగా జరుగుతున్నాయని అలా జరిగినప్పుడు మరిన్ని ఘటనలు పెరిగిపోతాయని ఎంత పెద్ద మనుషులైనా ఎవరి అండదండలు ఉన్నా మహిళలపై దాడులకు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు విధించినప్పుడే సమాజంలో మహిళలకు రక్షణ ఉంటుందని అన్నారు.

# మానవ సంబంధాల మెరుగుదలకు దోహదం చేసే రాఖీ పండుగ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19: నంద్యాల పట్టణం లోని పార్క్ రోడ్డు సమీపంలోని బాలఅకాడమీ రవీంద్ర హై స్కూల్ నందు శ్రావణ పూర్ణిమ రోజున అంటే పూర్ణిమతిథి రోజున రక్షాబంధన్ లేక రాఖీ పండుగను జరుపుకుంటారు ఈ పండుగను సోదరీ సోదరీమణులు వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ, సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని ప్రోత్సహించే పండుగ. మన సంబంధాలకు,అనుబంధాలకు ప్రత్యేకగా నిలిచే పండుగ శ్రావణ పౌర్ణమి దీనిని జంధ్యాల పూర్ణిమ కూడా అంటారని బాలఅకాడమీ రవీంద్ర హైస్కూల్ కరస్పాండెంట్ ఎం. జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకప్పుడు ఉత్తర పశ్చిమ భారతదేశంలోని ప్రజలు మాత్రమే జరుపుకునే పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరు జరుపుకుంటున్నారు సోదరి తన సోదరునికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. ఈ రాఖీ పండుగ పురాణ ఇతిహాసాల కాలాల నుండి కూడా జరుపుకుంటున్నారు. పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య చాలా కాలం పాటు యుద్ధం సాగింది దాదాపు పుష్కర కాలం పాటు సాగిన యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు అమరావతిలో తలదాచుకున్నాడట భర్తని సహాయతను చూసిన ఇంద్రాణి రాక్షసులను ఓడించడానికి తరుణోపాయం



ఆలోచిస్తుంది. భర్త దేవేంద్రుడికి యుద్ధం చాలా ఉత్సాహాన్ని కల్పించాలని సంకల్పించింది అయితే సరిగా రోజే శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను లక్ష్మీనారాయణులను పూజించి ఇంద్రాణి రక్షను దేవేంద్రుడు చేతికి కడుతుంది. తర్వాత ఇంద్రుడు యుద్ధం గెలిచి త్రిలోకాధిపత్యం వహించాడు. అలాగే ద్రౌపది కృష్ణుల కథ లక్ష్మీదేవి బలి చక్రవర్తుల కథ రాఖీ పండుగకు తార్కాణంగా నిలిచాయి. విద్యార్థులలో మానవ సంబంధాలను మెరుగుపరుస్తాయి అని తెలియజేశారు.

# చింతల పల్లె కోటేష్ కు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్, కళారాధన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారుడు, ఫోటోగ్రాఫర్ కళా రత్న చింతల పల్లె కోటేష్ కు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ పాల్గొని మాట్లాడుతూ కోటేష్ చిత్రకారుడుగా, ఫోటోగ్రాఫర్ గా మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలు చేశారని కొనియాడారు. చిత్రకారుడుగా సామాజిక, సమకాలిన అంశాలపై తన కుంచెతో చైతన్యం కలిగించే చిత్రాలు వేశారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వ కళా రత్న హంస పురస్కారాన్ని అందుకున్న కోటేష్ నంద్యాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్,కోశాధికారి మామిళ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, సభ్యులు తోట శ్రీనివాసులు, శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్న కోసం ఏకంగా ఆ కీలక పదవిని కోరిన పవన్ కల్యాణ్..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 19:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ని గద్దె దించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి కలిసికట్టుగా ఒక ప్రణాళికను రూపొందించుకొని వైసీపీ పై ఎదురు దాడి దీనితో ఈ సారి జరిగిన ఎన్నికలలో వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోయింది..కూటమి అత్యధిక సీట్లు సాధించి సంచలనం సృష్టించింది. అయితే కూటమి అఖండ విజయం సాధించడంలో ఇరు పార్టీ కీలక నేతల సహకారం ఎంతో వుంది. వారంతా కలిసికట్టుగా పని చేయడం వల్లే కూటమి ఇంతటి భారీ విజయాన్ని సాధించింది.. పార్టీల పరంగా కీలక నేతల గురించి చెప్పుకుంటే జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడానికి ఆ పార్టీ కీలక నేతల అలుపెరుగని కృషి ఫలితమే కారణం. జనసేన కోసం ఎందరో నేతలు కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేసారు..అందులోనూ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేసినప్పుడు అనేక మంది ఆయనకు అండగా నిలిచారు.అందులో పవన్ సోదరుడు నాగబాబు కూడా ఒకరు. నిజం చెప్పాలంటే నాగబాబు పార్టీలో కీలక భూమిక పోషించారు. మెగాస్టార్ అభిమానులందరినీ ఎన్నికల వేళ ఒక్కటి చేయగలిగారు. కాపు సామాజికవర్గంలోనూ చీలిక రాకుండా అన్ని జిల్లాల్లో కూడా సమావేశాలను ఏర్పాటు చేసిన నాగబాబు తమ్ముడు పవన్ కల్యాణ్ కు చేదోడు వాదోడుగా నిలిచారు. మెగా కుటుంబంలో ఎవరూ పెద్దగా ప్రచారంలో పాల్గొనకపోయినా కూడా



నాగబాబు మాత్రం పవన్ గెలుపునకు చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిది.అయితే గత 2019 ఎన్నికల్లో నరసాపురం పార్లమెంటు నుంచి జనసేన తరపున పోటీ చేసిన నాగాబాబు ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2024 లో జరిగిన ఎన్నికల్లో ఆయన ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉన్నారు. పవన్ కల్యాణ్ గెలుపు కోసమే ఆయన కృషి చేసారు... పిఠాపురంలోనే వుంటూ పవన్ కల్యాణ్ కు అత్యధిక మెజారిటీ వచ్చేలా నాగబాబు చేసిన కృషికి జనసేన నేతలు కూడా ప్రశంసలు అందించారు. అంతేకాకుండా పవన్ కల్యాణ్ బిజీగా ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమాలను అంతా తానే భుజాన వేసుకుని, పార్టీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పవన్ కు మాట రాకుండా చూసుకున్నారు.ఇలా కూటమి అధికారంలోకీ రావడానికి నాగబాబు తన వంతు సాయం చేసారు..అయితే కూటమి అధికారంలోకి రావడంతో ఇరు పార్టీల కోసం కష్టపడిన నాయకులు నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.. అయితే జనసేన తరుపున నాగబాబుకు టీటీడీ ఛైర్మన్ పదవి దక్కుతుందన్న ప్రచారం జరుగుతుంది. అయితే దీనిని నాగబాబు ఖండించారు. అలాంటి ప్రతిపాదన ఏమి లేదని, అటువంటి ఆలోచన కూడా తనకు లేదని నాగబాబు స్పష్టం చేసి టీటీడీఛైర్మన్ పదవిపై క్లారిటీ ఇచ్చారు. దీంతో ఈ ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా పార్టీ కార్యక్రమాల్లో నాగబాబు చురుగ్గా పాల్గొంటున్నారు. ఒక వైపు సినిమాలు చేసుకుంటూనే పార్టీ కార్యక్రమాలను చూసుకుంటున్నారు. అలాగే కార్యకర్తలను స్వయంగా కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు..కానీ తాజాగా నాగాబాబుకు నామినేటెడ్ పదవి ఇస్తారన్న ప్రచారం మళ్లీ ఊపందుకుంది. త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయనుండటంతో అందులో జనసేన వాటా కూడా ఉండటంతో ఈసారి నాగబాబు పేరును పవన్ కల్యాణ్ కన్ఫర్మ్ చేస్తారన్నది పార్టీ వర్గాల నుంచి సమాచారం అందింది..తన అన్నకు నామినేటెడ్ పోస్టు ఇస్తే తనకు తోడుగా ఉంటారని పవన్ భావిస్తున్నారట.. అందుకోసమే నాగబాబుకు ఓ కీలక పదవిని రిజర్వ్ చేసినట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం.నాగబాబుకు ఎంతో ఇష్టమైన ఫిలిం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నాగబాబును నియమించే అవకాశాలున్నాయని సమాచారం.

# బిజెపిలో వైసిపి విలీనం..

## బిజెపి ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు.!

**(మొదటి పేజి తరువాయి)**

అంతే కాదు జగన్ విజయవాడ టూ బెంగళూరుకు విమానంలో ప్రయాణం చేస్తున్నపుడు కూడా తనిఖీలు చేయాల్సిందే అని రాజు మరో కొత్త డిమాండ్ పెట్టారు.నిజానికి ఇలాంటి డిమాండ్లు టీడీపీ కూడా పెట్టలేదు, రాజు గారే ఇలా అంటున్నారు అంటే జగన్ మీద ఆయనకు ఏ రేంజిలో ఆగ్రహం ఉందో అని అంతా అంటున్నారు. అంతే కాదు బీజేపీతో వైసీపీ విలీనం అన్న కొత్త వార్తను కూడా ఆయనే మీడియాకు అందించారు. అసలు అలా జరుగుతోందా ఆ ప్రతిపాదన ఏదైనా ఉందా అని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.
ఎందుకు అంటే వైసీపీ ఓటు బ్యాంక్ వేరు బీజేపీ ఓటు బ్యాంక్ వేరు. రెండు పార్టీల ఫిలాసఫీ కూడా వేరు. అలాంటిది బీజేపీలో వైసీపీ విలీనం అన్న ప్రశ్న ఎలా తలెత్తుతుంది అని అంటున్న వారూ ఉన్నారు. అయితే రాజకీయాల్లో ఇవన్నీ మామూలే అని అంటున్న వర్గాలూ ఉన్నాయి.
ఎపుడు ఏమి జరుగుతుందో పాలిటిక్స్ లో ఎవరికీ తెలియదు, ఏమో బీజేపీ వైసీపీ విలీనం అయినా కావచ్చు అన్న వారూ ఉన్నారు. ఏపీ బీజేపీ శాసనసభా పక్ష నేతగా రాజు ఉన్నారు. ఆయనకు ఈ విలీనం గురించి ఏమైనా వార్తలు అంది ఉండవచ్చు అని అందుకే ఆయన మీడియా ముందే కుండ బద్ధలు కొట్టారని తన వ్యతిరేకతను సైతం వ్యక్తం చేశారు అని అంటున్నారు.మొత్తం మీద వైసీపీ అన్నది ఏపీలో లెక్కలోకి తీసుకోవాల్సిన పార్టీ కాదు అన్నట్లుగా విష్ణు కుమార్ రాజు మాట్లాడుతున్నారు. మరి ఆయన మాటల వెనక ఏముందో, ఆయన చెబుతున్నట్లుగా విలీనం వార్తలే నిజమే అయితే మాత్రం ఏపీ రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు పుట్టడం ఖాయమని అంటున్నారు.